నా వల్ల ఆత్మహత్య చేసుకోలేదు..

- నాకు పరిచమైనప్పుడు ఎస్సై అని తెలియదు
- ఆతర్వాత తనే చెప్పాడు • నా గతం తెలిసే ప్రేమించాడు..
- పెళ్లి చేసుకుందామన్నాడు • తాజాగా ఓ టీవీ చానల్‌తో యువతి
- ఎస్సై హరీశ్‌తో మాట్లాడిన కాల్ రికార్డులు బయటపెట్టిన వైనం

వాజేడు, డిసెంబర్ 8: రిసార్ట్స్‌లో సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్న వాజేడు ఎస్సై రుద్రారపు హరీశ్ మృతదేహంపై పడి రోదించిన యువతి ఓ టీవీ చానల్ ముందు కొన్ని విషయాలు బయటపెట్టింది. ఎస్సై హరీశ్ తన వల్ల ఆత్మహత్య చేసుకోలేదని, తనకు పరిచయమైనప్పుడు ఎస్సై అని తెలియదని, ఆతర్వాతే ఆయన చెబితేనే తెలిసిందని సదరు యువతి ఓ టీవీ చానల్‌తో చెప్పిన విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎస్సై హరీశ్ తన గత ప్రేమ విఫలమైన కేసు విషయం తెలిసే తనకు మంచి జీవితం ఇస్తానంటూ దగ్గరయ్యాడని, ఇద్దరం పెళ్లి చేసుకుందామనుకున్నామని, కానీ పెద్దలకు చెప్పడానికి ఇద్దరి కులాలు వేరు కావడంతో తల్లిదండ్రులు ఒప్పుకోరని, ఇద్దరం వారి కాళ్ల మీద పడి ఒప్పించి పెళ్లి చేసుకుందామని హరీశ్ తనతో ఫోన్‌లో మాట్లాడిన కాల్ రికార్డ్‌ను విడుదల చేసింది. తనను పెళ్లి చేసుకోవాలంటే తను పనిచేస్తున్న పోలీస్ స్టేషన్ ముందు గానీ లేదా తన ఇంటి ముందు గానీ బైఠాయించి ధర్నా చేయాలని ఎస్సై యువతితో మాట్లాడిన కాల్ రికార్డును సైతం టీవీ చానల్ ద్వారా బయటపెట్టింది. గతంలో తాను డబ్బుల కోసం ఎవరినీ బ్లాక్‌మెయిల్ చేయలేదని తెలిపింది. ఎస్సై హరీశ్ రమ్మంటేనే వాజేడు వచ్చానని, రాత్రి గదిలో ఉంచి, ఉదయం హనుమకొండకు వెళ్లి గుడిలో పెళ్లి చేసుకుందామని తెలిపాడని పేర్కొంది. ఉదయం ముందు నువ్వు వెళ్లు, నేను వెనుక వస్తానని చెప్పగా తాను బయటకు వెళ్లి కారులో ఉండగా, తలుపు వేసుకున్న శబ్దం వచ్చిందని, రిసార్ట్ నిర్వాహకుల సాయంతో గది తెరిచి చూడగా ఎస్సై హరీశ్ రక్తపు మడుగులో పడిఉండగా చూసి రోదించానని, అక్కడికి పోలీసులు వచ్చి తనకు మీడియా ముందు మాట్లాడే అవకాశం లేకుండా మరో పోలీస్‌స్టేషన్‌కు తరలించారని ఆ యువతి టీవీ చానల్ తో తెలిపింది. తనతో ఎస్సై ఫోన్‌కాల్ సంభాషణల రికార్డులు ఉన్నాయని, వీటిపై పోలీసులు విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించాలని కోరింది. ఇదే నిజమైతే ఎస్సై హరీశ్ ఎందుకు సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎస్సై ఆత్మహత్యకు ఆ యువతి కారణం కాకపోతే మరేదైనా బలమైన కారణం ఉందా? ఆ యువతి టీవీ చానల్‌కు విడుదల చేసిన కాల్ రికార్డుల్లో ఎంతవరకు వాస్తవం ఉందనే విషయాలు పోలీసుల విచారణలో బయటపడనున్నాయి.

ఏడు రోజులవుతున్నా..

ఎస్సైతో ఆ గదిలో ఉన్న యువతిని పోలీసులు అదే రోజు అదుపులోకి తీసుకొని ఇద్దరి పరిచయం ప్రేమకు దారితీసిన విషయాలను గదిలో ఏమి జరిగిందనే కోణంలో విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. ఏడు రోజులు గడుస్తున్నా ఈ కేసుకు సంబంధించి చిక్కుముడి ఇంకా వీడలేదు. దీనిపై పోలీసులు ఎలాంటి వివరాలు వెల్లడించకపోవడంతో ఎస్సై కుటుంబ సభ్యులతోపాటు మండల వాసుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వెంకటాపురం సీఐ బండారు కుమార్‌ను 'నమస్తే తెలంగాణ' ఫోన్‌లో వివరణ కోరగా ఎస్సై హరీశ్ తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకొని, అన్నికోణాల్లో లోతుగా విచారణ జరుపుతున్నామని తెలిపారు. విచారణ తర్వాత పూర్తిస్థాయిలో వివరాలను వెల్లడించనున్నట్లు సీఐ పేర్కొన్నారు.

టెన్త్ విద్యార్థుల వజ్రోత్సవాలకు ఏర్పాట్లు

ఏటూరునాగారం, డిసెంబర్ 8: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1968 నుంచి 2023 వరకు పదోతరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు వజ్రోత్సవ వేడుకలు భారీగా నిర్వహించేందుకు పాఠశాలలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. జడ్పీఎస్ఎస్ ఈఎన్ఆర్ వజ్రోత్సవ వేడుకలుగా నామకరణం చేశారు. ఈ పాఠశాలలో 55 సంవత్సరాల్లో పదో తరగతి పూర్తి చేసిన వారందరితోపాటు ఉపాధ్యాయులను కూడా ఆహ్వానించాలని నిర్ణయించారు. వేడుకల నిర్వహణపై పలువురు అభిప్రాయాలు తెలియజేశారు. పూర్వవిద్యార్థుల పూర్తి చిరునామాలు సేకరించాలని తీర్మానించారు. ప్రస్తుతం 30 మందితో కూడిన అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేశారు.

మూడో రోజు కొనసాగిన నిరసన

ములుగు రూరల్/తాడ్వాయి, కృష్ణకాలనీ , డిసెంబర్ 8: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ సమీపంలో సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు చేపట్టిన నిరసన దీక్ష ఆదివారం మూడో రోజూ కొనసాగింది. ఈ నెల 10వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయనున్నట్లు తెలిపారు. జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చల్లా భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడ్యా, సభ్యులు నాంపెల్లి చిరంజీవి, అనిత, స్వాతి, యశోద, తిరుమల పాల్గొన్నారు. అలాగే, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం బాబు ఆధ్వర్యంలో తాడ్వాయిలో ఎంఈవో రూగ కేశవరావుకు వినతిపత్రం అందజేశారు. నీర్పీలు కల్యాణి, రవికుమార్, వసంత రావు, నరేశ్, కంప్యూటర్ ఆపరేటర్ సారయ్య, మెసేంజర్ రమేశ్, పీటీఐ స్వామి ఉన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ విభాగం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఏఐటీయూసీ జయశంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీశ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం భూపాలపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు కోరిమి సుగుణ, వేముల శ్రీకాంత్ పాల్గొన్నారు.

- కోల్ ఇండియా జాబితా నుంచి పేరు తొలగింపు
- సెలక్షన్ కమిటీ తీర్మానం బేఖాతర్
- ఆర్‌జీ-3 సూపర్‌వైజర్ నిర్వాకం
- భూపాలపల్లి కార్మికుడికి తీవ్ర అన్యాయం
- కోల్పోయిన అరుదైన అవకాశం
- సింగరేణి సీఅండ్‌ఎండీకి ఫిర్యాదు

బాధితుడు బానోత్ రమేశ్

సింగరేణి క్రీడాకారుడికి వెన్నుపోటు

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ): జిల్లా కేంద్రంలోని సింగరేణి సంస్థలో పనిచేస్తున్న బానోత్ రమేశ్ అరుదైన అవకాశం కోల్పోయాడు. కోల్ ఇండియా క్రీడలకు ఎంపికైనప్పటికీ ఆర్‌జీ-3 సూపర్‌వైజర్ నిర్వాకంతో కోల్ ఇండియా క్రీడలకు దూరమయ్యాడు. సెలక్షన్ కమిటీ తన పేరు ఖరారు చేసినప్పటికీ ఆర్‌జీ-3 సూపర్‌వైజర్ తొలగించి మరొకరి పేరు చేర్చారని, దీంతో క్రీడల్లో తాను కబరిచిన ప్రతిభకు విలువ లేకుండా పోయిందని రమేశ్ భూపాలపల్లి సింగరేణి యా జమాన్యంతోపాటు సింగరేణి సీఅండ్‌ఎండీ బలరామ్‌కు ఫిర్యాదు చేశారు. సెలక్షన్ లిస్ట్‌లో 17వ స్థానంలో ఉన్న తన పేరును వైట్ మా ర్కర్‌తో తొలగించి, తిరుప తి పేరు చేర్చి కోల్ ఇండియా కమిటీకి పంపారని బాధితుడు రమేశ్ ఆరోపించారు.

అసలు ఏం జరిగింది?

సింగరేణి యాజమాన్యం అక్టోబర్ 22, 23 తేదీల్లో గోదావరిఖనిలో కంపెనీ లెవల్ కబడ్డీ పోటీలు నిర్వహించింది. ఈ క్రీడల్లో సింగరేణి వ్యాప్తంగా 11 డివిజన్లకు చెందిన సింగరేణి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడల్లో ఆర్‌జీ 2 టీమ్ మొదటి స్థానంలో నిలవగా, భూపాలపల్లి ఆర్‌జీ-3 టీమ్ రన్నర్‌గా నిలిచి రెండో స్థానం కైవసం చేసుకుంది. క్రీడలు ముగిశాక 11 డివిజన్లకు చెందిన కన్వీనర్లు 18 మందితో కూడిన క్రీడాకారుల జాబితాను కోల్ ఇండియాకు ఎంపిక చేసి పంపింది. భూపాలపల్లి పరిధికి చెందిన బానోత్ రమేశ్ పేరు 17వ స్థానంలో ఉంది. ఆర్‌జీ-3 సూపర్‌వైజర్ రమేశ్ పేరును మార్కర్‌తో తొలగించి తిరుపతి అనే పేరు చేర్చి కోల్ ఇండియాకు పంపా రు. ఈ విషయం బయటకు పొక్కడంతో మిగతా 10 ఏరియాల కన్వీనర్‌లు, బాధితుడు రమేశ్ సింగరేణి సీఎండీ బలరాంకు ఫిర్యాదు చేశారు.

పేరు తొలగించారు..

బానోత్ రమేశ్ పేరు నాతోపాటు మిగతా 10 మంది సూపర్‌వైజర్లం కలిసి కోల్ ఇండియా జాబితాలో 17న పేరుగా సెలక్ట్ చేశాం. ఆ తర్వాత మేము ఇంటికి వచ్చాం. చివరికి రమేశ్ పేరు వైట్‌నర్‌తో చెరిపేసి తిరుపతి పేరు చేర్చారు. ఇది చాలా అన్యాయం. ఈ విషయమై మేము ఎక్కడికైనా వెళ్తాం.

- పర్శ శ్రీనివాస్, ఏరియా సూపర్‌వైజర్

భవన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న దాస్యం వినయ్‌భాస్కర్

బ్రహ్మకుమారీస్ సేవలు అభినందనీయం

మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

కృష్ణకాలనీ, డిసెంబర్ 8: ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆదివారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట బ్రహ్మకుమారీస్ నూతన భవన శంకుస్థాపన కార్యక్రమంలో దాస్యం పాల్గొని మాట్లాడారు. మానవుడి ఆధునిక జీవనంలో ఆధ్యాత్మికత, శాంతి తప్పనిసరి అని, సమాజాన్ని శాంతి మార్గంలో బ్రహ్మకుమారీస్ సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. నిత్యం ప్రజాసేవలో ఉండే రాజకీయ నాయకులు రోజూ ధ్యానం చేస్తే మెరుగైన ఆలోచనలు వచ్చి, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్, భూపాలపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మందల విద్యాసాగర్‌రెడ్డి, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మేకల మల్లేశ్, బ్రహ్మకుమారీస్ ప్రతినిధి చైతన్య, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రవీందర్‌ను సన్మానిస్తున్న రచయితలు

గేయ రచయిత రవీందర్‌కు సన్మానం

చిట్యాల, డిసెంబర్ 8 : మండలంలోని జడల్‌పేట భీష్మనగర్‌కు చెందిన తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్‌ను ఆదివారం భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ రచించిన నూరవ పుస్తక ఆవిష్కరణ సభ పురస్కారాల ప్రదానోత్సవం సందర్భంగా ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించిన సభలో శాలువా, మెమెంటోతో సత్కరించారు. నూరు పుస్తకాల ఆవిష్కరణలో రవీందర్ రాసిన మూడు పుస్తకాలు ఉన్నందున సన్మానించినట్లు పేర్కొన్నారు. హాస్యబ్రహ్మ తురుమెళ్ల శంకర్‌నారాయణ, హాస్యావధాని, సాధనాల వెంకటస్వామినాయుడు, స్వర్ణనంది అవార్డు గ్రహీత మౌనశ్రీ మల్లిక్ చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

అగ్నిప్రమాద బాధితులకు బట్టలు అందజేత

టేకుమట్ల, డిసెంబర్ 8: మండలంలోని రామకృష్ణాపూర్ పీ గ్రామానికి చెందిన ఎడ్ల పోషాలు ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. విషయం తెలుసుకున్న చేనేత కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెండ్యాల సర్వేశం బాధిత కుటుంబానికి చెద్దర్లు, బట్టలు అందజేశారు. ఎడ్ల చేరాలు, నాంపల్లి వీరేశం, అడగాని రామారావు, పెండెం రాయమల్లు ఈర్ల సతీష్, ఎడ్ల రమణ ఉన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో హార్వెస్టర్ దగ్ధం

వెంకటాపూర్, డిసెంబర్ 8: షార్ట్ సర్క్యూట్‌తో హార్వెస్టర్ దగ్ధమైన ఘటన ఆదివారం జవహర్‌నగర్‌లోని మోడల్‌స్కూల్ సమీపంలో జరిగింది. మండలంలోని లింగాపూర్‌కు చెందిన బొమ్మెడ శ్రీనివాస్‌కు చెందిన హార్వెస్టర్ మధ్యాహ్నం వరి పొలం కోసి వడ్లు పరదాలో పోస్తున్న క్రమంలో ఇంజిన్‌లో షార్ట్ సర్క్యూట్‌తో పొగలు వచ్చి మంటలు వ్యాపించాయి. డ్రైవర్ అప్రమత్తమై కిందికి దిగాడు. మంటలు చెలరేగడంతో హార్వెస్టర్ పూర్తిగా దగ్ధమైంది.

గుడుంబా విక్రయదారుల అరెస్ట్

మొగుళ్లపల్లి, డిసెంబర్ 8: పది లీటర్ల గుడుంబా పట్టుకొని, ఇద్దరు విక్రయదారులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై బీ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన దేవుని పద్మ ఇంట్లో విక్రయిస్తుండగా 5లీటర్లు, చిట్యాల మండలం గిద్దెముత్తారానికి చెందిన ఇస్లావత్ తిరుపతి విక్రయించేందుకు వెళ్తుండగా మండల కేంద్రంలోని హైస్కూల్ వద్ద 5లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గుడుంబా స్వాధీనం.. ఒకరిపై కేసు

రేగొండ: మండలంలోని లింగాలక్రాస్ వద్ద ఆదివారం సాయంత్రం వాహనాల తనిఖీలు చేస్తుండగా గుడుంబాను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. చిట్యాల మండలం పాశిగడ్డ తండాకు చెందిన జర్పుల ఉషా వద్ద గుడుంబా ఉండటంతో అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. మహిళపై కేసు నమోదు చేసి, తొమ్మిది లీటర్లు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

బంద్ నేపథ్యంలో ముమ్మర తనిఖీలు

ఏటూరునాగారం, డిసెంబర్ 8: ఇటీవల చెల్పాక అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌కు నిరసనగా మావోయిస్టులు సోమవారం బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ఆదివారం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ప్రధాన కూడలితోపాటు వై జంక్షన్, జాతీయ రహదారి, బస్టాండ్ సెంటర్లలో ఎస్సై తాజుద్దిన్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. పీఎల్‌జీఏ వారోత్సవాల ముగింపు రోజు, మరుసటి రోజున బంద్‌కు మావోయిస్టులు పిలుపునివ్వడంతో ఎస్సీ ఆదేశాల మేరకు తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

గోవిందరావుపేట, డిసెంబర్ 6: మండలంలోని పస్రా గ్రామానికి చెందిన అచ్చయ్య ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. పస్రాలో కొన్నేళ్లుగా టైలరింగ్ చేసుకుంటూ ప్రతి ఒక్కరితో కలిసిపోయేవాడు. కాగా, ఒక్కసారిగా అతడు గుండెపోటుకు గురై కుప్పకూలిపోయాడు. ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మహదేవపూర్, డిసెంబర్ 8: మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన పప్పుల రవితేజ అనుమతులు లేకుండా కుదురుపల్లి నుంచి ట్రాక్టర్‌లో ఇసుకను కాటారానికి తరలిస్తుండగా పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ రవితేజపై కేసు చేసినట్లు పోలీసులు తెలిపారు.

టీజీఆర్ఎస్ఏ కమిటీలో ఇద్దరికి పదవులు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 8: తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) నూతన రాష్ట్ర కమిటీ జయశంకర్ జిల్లా నుంచి ఇద్దరికి పదవులు దక్కాయి. హైదరాబాద్‌లో జరిగిన టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర స్థాయి సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. భూపాలపల్లి డిప్యూటీ తహసీల్దార్ (ఎలక్షన్)గా విధులు నిర్వర్తిస్తున్న ఇమామ్ బాబా షేక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, భూపాలపల్లి మండలం అదనపు గిర్దావర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సయ్యద్ అజారుద్దీన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ వైఫల్యాలపై బీజేపీ నిరసన

కాటారం/ మహదేవపూర్, డిసెంబర్ 8 : కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ చేపట్టారు. మహదేవపూర్ మండల కేంద్రం నుంచి మల్హర్ మండలం కొయ్యూర్ వరకు చేపట్టిన బైక్ ర్యాలీ కాటారం మీదుగా సాగింది. బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, ఆకుల శ్రీధర్, బీజేపీ, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్, అడప లక్ష్మీనారాయణ, ఐలయ్య, పూర్ణ, రవీందర్, సాయి, శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా జనార్దన్‌రెడ్డి

గోవిందరావుపేట, డిసెంబర్ 6: రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా దుంపిల్లగూడెంకు చెందిన సూదిరెడ్డి జనార్దన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని చల్వాయి పీఎస్ఆర్ గార్డెన్‌లో కమిటీ పరిశీలకుడు కొమురెల్లి భూమిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించి మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చింతల లింగారెడ్డి, ఉపాధ్యక్షుడు రావుల సంపత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కోశాధికారిగా మల్లారె డ్డి, ప్రచార కార్యదర్శిగా సుధాకర్‌రెడ్డి, కార్యదర్శులుగా సంజీవరెడ్డి, వెంకట పాపిరెడ్డి, యాదిగిరిరెడ్డి, సోమిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చాపల సోమిరెడ్డి, యాదవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు. మహిళా కమిటీ అధ్యక్షురాలిగా గోళి వినోద, గౌరవ అధ్యక్షురాలిగా లలిత, ఉపాధ్యక్షురాలిగా పూలమ్మ, ప్ర ధాన కార్యదర్శిగా రమాదేవి, కోశాధికారిగా భారతమ్మ, ప్రచార కార్యదర్శిగా లావణ్య, కార్యదర్శులుగా కవిత, రజినీ, ఉమాదేవి, నాగమణి, పద్మ ఎన్నికయ్యారు.

నేత్రదాత కుటుంబానికి ప్రశంసాపత్రం అందజేస్తున్న సభ్యులు

నేత్రదానం మరొకరికి ప్రాణదానం

రేగొండ, డిసెంబర్ 8: నేత్రదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని నేత్ర, అవయవ, శరీర దాతల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి అన్నారు. మండలంలోని రూపిరెడ్డిపల్లికి చెందిన పన్నాటి శంకరయ్య నవంబర్ 28న మృతిచెందగా, నేత్రదానం చేయడంతో ఆదివారం సంస్మరణ సభ నిర్వహించారు. మరణానంతరం అవయవ దానంపై మల్లారెడ్డి అవగాహన కల్పించారు. శంకరయ్య కొడుకులు రాజేందర్, మార్కండేయ, శ్రీనివాస్, గ్రామస్తులు రాజమల్లు, రాజేంద్రప్రసాద్, తోట మల్లిక్ ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

రేగొండ, డిసెంబర్ 8: మండలంలోని పోచంపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మడికంటి మహేందర్ ఇటీవల గుండెపోటుతో మరణించగా కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు నాగూర్ల వెంకటేశ్వర్‌రావు, సిరికొండ క్రాంతికుమార్ ఉన్నారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నాయకులు లెంకల రాజిరెడ్డి, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు సమాజంపై అవగాహన పెంచుకోవాలి

- ప్రముఖ వైద్యుడు అప్పాల సుధాకర్
- దమ్మన్నపేటలో గ్రంథాలయం ప్రారంభం

తేజశ్వినీని సన్మానిస్తున్న డాక్టర్ సుధాకర్ దంపతులు

రేగొండ, డిసెంబర్ 8 : విద్యార్థులు విద్యతోపాటు సమాజంపై అవగాహన పెంచుకోవాలని ప్రముఖ వైద్యుడు అప్పాల సుధాకర్ అన్నారు. హనుమకొండలోని వాసవీ ఆస్పత్రి నిర్వహిస్తున్న ఆయన స్వగ్రామమైన మండలంలోని దమ్మన్నపేటలో సొంత ఖర్చుతో గ్రంథాలయాన్ని నిర్మించి, ఆదివారం ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు క్రీడా వస్తువులతోపాటు ప్రతి విద్యార్థికి టిఫిన్‌బాక్స్, వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఐఐటీ పాట్నాలో సీటు సాధించిన అల్లం తేజశ్వినీ, చల్మెడ ఆనందరావు కరీంనగర్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన కొండమల్ల ప్రవీణ్‌ను డాక్టర్ సుధాకర్, ఇందిరా దంపతులు శాలువాతో సన్మానించి, నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సూర రాఘవులు అధ్యక్షత వహించగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. గ్రంథాలయం మన ఉన్నతికి దారులు వేస్తుందని, ప్రతి విద్యార్థి రోజూ గంటసేపైనా గ్రంథాలయానికి వెళ్లాలని చెప్పారు. రిటైర్డ్ జడ్జి పడిపెల్లి ఆనందరావు, రిటైర్డ్ తహసీల్దార్ కటంగూరి నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ నడిపెల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ ఐలి శ్రీధర్, గ్రామస్తులు అప్పాల రాజనర్సయ్య, బండి భద్రయ్య, పిట్ట వెంకట్రాంనర్సయ్య, భిక్షపతి, దేవేందర్, సీపతి సంతోష్ ఉన్నారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం

తడిసిన ధాన్యాన్ని ఆరబోసిన రైతులు

చిట్యాల, డిసెంబర్ 8 : మండలంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసింది. మండలంలో రైతులు 20 రోజులుగా వరి పంట కోతలు చేపట్టి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. ఇటీవల కురిసిన చిరుజల్లులకు ధాన్యం తడిసింది. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ ధాన్యాన్ని తూకం వేయడంలేదు. దీంతో కొందరు రైతులు బస్తాల్లో నింపగా అలాగే ఉండిపోయాయి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు కుప్పలుగా రాశులుగా పేరుకుపోయాయి. ఈ క్రమంలో మళ్లీ శనివారం రాత్రి అకాల వర్షం కురవడంతో తడిసింది. గతంలో తడిసిన వడ్లు బస్తాల్లోనే మొలకలు వస్తున్నాయి. చిట్యాల వ్యవసాయ మార్కెట్‌లోని కొనుగోలు కేంద్రంలో కనీస వసతులు కరువయ్యాయి. టార్పాలిన్లు, బార్డన్ ఇచ్చే పరిస్థితి లేదని రైతులు ముసాపురి రవీందర్, సంకోజ్ మొగిలి, ఉప్పుల కిరణ్, పిట్టల సమ్మయ్య, ఉప్పుల రవి, చిలుమల శ్రీనివాస్, కట్కూరి రవి అంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు.

వర్షానికి బస్తాల్లో తడిసి మొలకెత్తిన ధాన్యం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326503

SKY ASSOCIATES- WANTED

★Area collection executives, Telecallers,Experience is not required Locations: warangal, Narsampet,wardhannapeta, thorrur,parkal , mulugu,Ghanpur,-Cont 9491465729
NTW-332306

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

సజ్జన సాంగత్యంతో జ్ఞానిగా మార్పు

సూచనలు చేస్తున్న కట్టా కళాధర్‌రెడ్డి

కాటారం, డిసెంబర్ 8 : సజ్జన సాంగత్యంతో మానవులు ధ్యానిగా, జ్ఞానిగా మార్పు చెందుతారని పిరమిడ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, హిమాలయ యోగి కట్టా కళాధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అయ్యప్ప కల్యాణ మండపంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ ఆశయ సాధనలో భాగంగా ధ్యాన, విజ్ఞాన బోధన తరగతులు ఆదివారం నిర్వహించారు. సొసైటీ, సేవాదళ్ అధ్యక్షులు అనంతుల రమేశ్‌బాబు, రామకృష్ణ